# పుల్లూరు బండకు పోటేత్తిన భక్తజనం..





- **పుల్లూరు బండకు పోటేత్తిన భక్తజనం..**
- **సరైన వసతులు లేక జనం సతమతం..**

**సిద్దిపేట జనవరి18**

సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని పుల్లూరు గ్రామంలో సుమారు వంద ఎకరాల బండపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఆదివారం మాఘ అమావాస్య రోజున ప్రారంభమయ్యాయి. జాతరకు తొలిరోజున భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తి, పవిత్ర గుండం లో స్నానాలను ఆచరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా స్వామి వారికి ఉదయం సుప్రభాతం, అభిషేకం తదితర సేవలను వంశపారంపర్య అర్చకులు చిలకమర్రి వెంకట ఫణి కుమారా చార్యులు నిర్వహించగా, గ్రామ సర్పంచ్ లతా వెంకట్, ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ కనకయ్య గౌడ్ ల ఆద్వర్యంలో ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ రాజేష్ ల ఆద్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ను ఏర్పాటు చేసారు.

గంటల తరబడి క్యూలైన్ లో భక్తుల పడిగాపులు.. జాతర లో బాగంగా పుణ్య స్నానాల అనంతరం స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి చూసారు. గ్రామానికి చెందిన కోంతమంది నాయకులు తమకు చెందిన వ్యక్తులను మరో దారి గుండా ఆలయం లోపలికి పంపడంతో భక్తులకు, నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది..





## నిజాంపేట్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**సికింద్రాబాద్, జనవరి 18 (సిద్దిపేట పవర్ ):**



దివంగత మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లో ఆదివారం పలువురు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా నిజాంపేట్ అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..బీసీ, ఎస్సీ ,ఎస్టీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని, రెండు రూపాయల కే కిలో బియ్యం పథకంతో పేదల సంక్షేమానికి బాటలు వేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. 9 నెలల్లో తెలుగుదేశం పార్టీ స్థాపించి రికార్డు సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు తరలిన చేర్యాల నాయకులు


**చేర్యాల, జనవరి 18 (సిద్దిపేట పవర్)**

సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్అండ్ బీజీఎన్ ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభకు ఆదివారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్ మిట్ట మండలాల నుండి వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. భారతదేశ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాల చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. రాబోయే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ సభలు ఎంతగానో దోహదపడతాయని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. ఈ సభలకు ఐదు లక్షల మంది కార్యకర్తలు, 40 దేశాల అగ్ర నాయకులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహాచారి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, సుకోజు రజిత, కత్తుల జానకి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, బంగారు ప్రేమ్ కుమార్, జి. నర్సయ్య, సత్తయ్య, మల్లేశం, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీకాంత్, మహేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ...

**సికింద్రాబాద్, జనవరి 18( సిద్దిపేట పవర్ ):**




హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అబాగ్యులు, నిరాశ్రయులు, సంచారజాతులను గుర్తించి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలోని అత్యంత పేద వర్గాల జీవన పరిస్థితులకు కొంతైనా ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అవసరమైన వారికి నిత్యం సేవలందించే లక్ష్యంతో స్కై ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పావని ఓ.తో పాటు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దుస్తులు అందుకున్న లబ్ధిదారులు స్కై ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయాలకి పెద్ద పీట వేసింది కేసీఆర్ యే

- **బి.ఆర్.ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి**

**కొమురవెల్లి, జనవరి 18 (సిద్దిపేట పవర్)**

దేవాలయాలను అభివృద్ధి చేసింది కేసీఆర్ యే నని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు..ఆయన ఆదివారం రోజున కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయనకు వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, స్వామి వారి ప్రసాదాన్ని కండువా ను బహుకరించారు..ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి జాతర మొదటి ఆదివారం రోజున మల్లన్న ను దర్శించుకోవడం నా అదృష్టం అని తెలిపారు.. అదే విధంగా దేవాలయాలను అన్ని విధాలుగా కేసీఆర్ యే నని, ఆయనకు ఆధ్యాత్మికత మీద ఎంత మక్కువ ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు... కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు చేర్యాల మండల యువజన నాయకులు పాల్గొన్నారు..






## ముంబైలో నిర్వహించిన మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్

**సిద్దిపేట పవర్**

ముంబైలో ఆదివారం నిర్వహించిన ముంబై మారథాన్ 2026లో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని విజయవంతంగా రన్‌ను పూర్తి చేశారు. ఈ సంధర్బంగా మారథాన్‌లో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏ ప్రాంతంలో మారథాన్ జరిగినా అందులో సిద్దిపేట రన్నర్స్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. 42.1కిలోమీటర్ల రన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లతో పాటు వాకింగ్, జాగింగ్, యోగా, ధ్యానం లాంటివి చేయాలని తెలిపారు. మారథాన్‌లో పాల్గొన్న వారు సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నునేగాని రాజు, డాక్టర్ వీరన్న, కీసర రమేష్, కీసర విజయ్‌కుమార్, గందె అశోక్, నిమ్మ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## డి ఎక్స్ ఎన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**నంగునూర్, జనవరి:**

యువతకు శ్రమతో పాటు ఆటలు కూడా ఎంతో అవసరమని డి ఎక్స్ ఎన్ కంపెనీ యాజమాన్యం బల్విర్ సింగ్ అన్నారు. నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలో డి ఎక్స్ ఎన్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గ్రామ సర్పంచ్ ఆవిదొడ్డి చామంతి వెంకటేశం తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రీడలు కీలకమని పేర్కొన్నారు. డి ఎక్స్ ఎన్ సంస్థలో పని చేసే యువకులు పనితో పాటు ఆటలలో పాల్గొనడం ద్వారా మరింత ఉత్సాహంగా పనిచేయగలుగుతారని తెలిపారు. అలాగే డి ఎక్స్ ఎన్ కంపెనీలో తయారయ్యే నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు మరింతగా పరిచయం కావాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా యువతను ప్రోత్సహించే క్రీడా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సలీమ్, డా.సవేరా, డా, లింగం, చంద్రకాంత్, ఆనంద్ విజయ్, రామస్వామి, పిఆర్ఓ పరశురాములు డి ఎక్స్ ఎన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు యువకులు పాల్గొన్నారు.



## అన్ని దానలకన్నా అన్నదానం మిన్న

- **జగదేవపూర్ ఆర్యవైశ్య అన్నప్రసాద సేవ సమితి సహకారంతో**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం లో కూరగాయల మార్కెట్ లో జగదేవపూర్ ఆర్యవైశ్య అన్నప్రసాద సేవ సమితి సహకారంతో ఆర్యవైశ్య సంఘం జగదేవపూర్ పట్టణ మండల వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు గుబ్బ శ్రీనివాస్ రావు పట్టణ ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ మండల కోశాధికారి అయిత బాలరాజు ఆర్యవైశ్య వర్కింగ్ ప్రసిడెంట్ వల్లలా వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున జగదేవపూర్ ఆర్యవైశ్య అన్నప్రసాద సేవ సమితి సహకారంతో ఆర్యవైశ్య సంఘం జగదేవపూర్ పట్టణ మండల ఆర్యవైశ్యల ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ప్రతి నెల అమావాస్య రోజున పేద నిరుపేదలకు 300వందల నుండి 400వందల వరకు పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. అదేవిధంగా ఇది గత ఐదు సంవత్సరాలనుండి కొనసాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో కుకూటపు కొండల్ జూలకంటి కృష్ణమూర్తి బుద్ధ రమేష్ బుద్ధ రాములు జూలకంటి భాస్కర్ జిల్లా వెంకటేశం అయిత కేశవులు పుల్లూరి నాగరాజు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొండపోచమ్మకు పొట్టేత్తిన భక్తులు

- **దాట్టమైన నల్లరాతి కొండల్లో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారు**
- **స్వయన మల్లన్న స్వామి వారికీ చెల్లెలుగా కొండపోచమ్మ అమ్మవారనీ భక్తుల నమ్మకం**
- **రాష్ట్రంతో పాటుగా పలు ఇతర రాష్టాల నుంచి తరలివస్తున్నా భక్తులు**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ సమీపంలో నల్లరాతి దాట్టమైన అడవిలో వెలసిన సుప్రసిద్ధ శ్రీ కొండపోచమ్మ అమ్మవారు భక్తుల కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా భావించె భక్తులు కొన్ని వందల సంవత్సరాల క్రితం కొమురవెల్లి మల్లన్న కొరమీసాల స్వామి చెల్లెలుగా కొమురవెల్లి లోనే ఉండేదని చరిత్ర. తన అన్న మల్లన్న మీద అలిగి తీగుల్ నర్సాపూర్ దాట్టమైన నల్లరాతి కొండల్లో స్థిరపడిందని, సమాచారంతో మల్లన్న తన చెల్లెలు తిరిగి కొమురవెల్లి రావాలని బతిమిలాడిగా రానని చెల్లి కొండపోచమ్మ మొండికెయగా సరే ఏమి వరం కావలో కోరుకోమన్నాడనీ మల్లన్న దర్శనం కొరకు వచ్చిన భక్తులు నా దర్శనంతో భక్తులకు పుణ్యం ప్రసాధిస్తుందని భక్తుల నమ్మకం. నాటి నుండి కొమురవెల్లి కీ వెళ్లిన భక్తులు కొండపోచమ్మ ను దర్శించుకోవడం ఆనవయితీగా మారిందని నమ్మకం. అదేవిధంగా రాష్ట్రం తో పాటుగా ఇతర రాష్టాల నుంచి భక్తులు తరలి రావడం విశేషం.

**పోలీసుల బందోబస్తు**

కొండపోచమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవంచనియా ఘటనలు జరుగకుండా ప్రత్యేక కౌంటర్ల తో నీలి నిఘా నీడలో ప్రాంగణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు.

